ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టి.వి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :343 | హైదరాబాద్ | మంగళవారం | అక్టోబర్ 6 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.




నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఫిర్యాదులపై విచారణ జరుగుతోందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.!రియల్ ఎస్టేట్ లావాదేవీలపై అనుమానాలు...అక్రమార్కులకు అడ్డా ..?కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.అసైన్డ్, ఇనాం, ప్రభుత్వ భూములకు సంబంధించిన లావాదేవీలపై కూడా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

## మొద్దు నిద్రలో ఏసీబీ విజిలెన్స్ అధికారులు .?




ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ, విజిలెన్స్ దాడులు జరుగుతున్న నేపథ్యంలో వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వినిపిస్తున్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ప్రజానికం కోరుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ విజిలెన్స్ దాడులు జరుగుతున్న తీరు మార్చుకొని కొంతమంది ప్రభుత్వ అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో




●సామాన్యులకు
చుక్కలు చూపిస్తున్న వర్ధన్నపేట
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ..?
●రిజిస్ట్రేషన్‌కు భారీ వసూళ్ల ఆరోపణలు..
డాక్యుమెంట్ రైటర్లదే పెత్తనం...!
●ప్రభుత్వ కార్యాలయమా లేక మధ్యవర్తుల అడ్డానా..?
●ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి ఆరోపణలతో మరోసారి చర్చనీయాంశంగా మారింది.?
●రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ ప్రభావం పెరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.,!
●రిజిస్ట్రేషన్‌కు .20,000 ఇరవై వేల నుండి 30,000 ముప్పయి వేల వరకు అదనపు వసూళ్లు ..?
●ప్రభుత్వ ఫీజులు చెల్లించిన తర్వాత కూడా ఒక్కో రిజిస్ట్రేషన్‌కు అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. :
●వివాదాస్పద ఆస్తుల విషయంలో లక్షల రూపాయల వరకు డిమాండ్లు ఉంటాయనే ప్రచారం స్థానికంగా సాగుతోంది.
●డాక్యుమెంట్ రైటర్లదే అసలు పెత్తనము ..?

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం వరంగల్ జిల్లా వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కంటే డాక్యుమెంట్ రైటర్లే రిజిస్ట్రేషన్ వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఆ కార్యాలయంలో జరిగే అనేక వ్యవహారాల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం పెరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

## ఫిర్యాదులు ఉన్న చర్యలు ఎందుకు లేవు...?

ఈ వ్యవహారంపై గతంలో ఆధారాలు పంపాలని కోరిన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారుల

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :343 | హైదరాబాద్ | మంగళవారం | అక్టోబర్ 6 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

## రామప్ప ఆలయానికి ఎలాంటి ముప్పు లేదు సింగరేణి

- వెంకటాపూర్ ప్రాజెక్టుపై శాస్త్రీయ అధ్యయనం తర్వాతే నిర్ణయం
- వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం
- అపోహలను నమ్మొద్దని యాజమాన్యం విజ్ఞప్తి



ములుగు, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి సింగరేణి మైనింగ్ కార్యకలాపాల వల్ల ముప్పు పొంచి ఉందంటూ ప్రచారంలో ఉన్న వార్తలు పూర్తిగా అవాస్తవాలని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ అంశంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో యాజమాన్యం తన వైఖరిని వెల్లడించింది. ప్రజల్లో అనవసర ఆందోళనలు సృష్టించే విధంగా జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని కోరింది. రామప్ప ఆలయ పరిరక్షణ విషయంలో సింగరేణి అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని తెలిపింది. ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు యాజమాన్యం పేర్కొంది. ప్రాజెక్టు ప్రభావంపై శాస్త్రీయ అధ్యయనాలు పూర్తయ్యే వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోబోమని వెల్లడించింది. పర్యావరణం, పురావస్తు సంపద, స్థానిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిపుణుల నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భారత పురావస్తు శాఖతో పాటు ఇతర ప్రతిష్టాత్మక సంస్థల ద్వారా సమగ్ర అధ్యయనాలు నిర్వహించనున్నట్లు సింగరేణి పేర్కొంది. ఆయా సంస్థలు సమర్పించే శాస్త్రీయ నివేదికలు, సాంకేతిక అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత మాత్రమే భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని వెల్లడించింది. వారసత్వ కట్టడాల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి తన బాధ్యతలను పూర్తిగా గుర్తించి వ్యవహరిస్తోందని యాజమాన్యం 2

## కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నం కలకలం

- భూ వివాదం పరిష్కారం కాక మనస్తాపం
- ప్రజావాణి కార్యక్రమంలో పెట్రోల్ పోసుకుని నిరసన
- అప్రమత్తమైన అధికారులు, పోలీసులు

వరంగల్, అక్టోబర్ 5 (మన ప్రజాప్రతినిధి): వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జరిగిన ఆత్మ హత్యాయత్నం కలకలం రేపింది. గట్ల సురేందర్ అనే వ్యక్తి తన భూ సమస్యకు న్యాయం జరగడం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ప్రాంగణంలోనే తనపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రజల సమస్యలను వినేందుకు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఈ



2

## అచ్యుతాపురంలో రూ.77.29 కోట్లతో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ ప్రారంభం

- నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- ధరల పెరుగుదలపై వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్
- బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని సూచన



2

## ప్రొద్దుటూరులో ... జల్ జీవన్ మిషన్ ప్రత్యేక పైలాన్ ఆవిష్కరణ

- తాగునీటి ప్రాజెక్టుల సమాచారానికి ప్రత్యేక వేదిక
- రూ. 30,156 కోట్ల పనుల వివరాల ప్రదర్శన
- ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరే ప్రభుత్వ లక్ష్యం
- గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి పెద్దపీట
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2

## సన్నబియ్యం ధరల పెరుగుదలపై... హరీశ్‌రావు ఆందోళన

- నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- ధరల పెరుగుదలపై వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్
- బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ధరల నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సామాన్య ప్రజలపై పెరుగుతున్న ధరల భారం తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలను అదుపులోకి





2

## స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధాని మోదీ భేటీ



- భారత్-స్విట్జర్లాండ్ సంబంధాల బలోపేతంపై దృష్టి
- పలు కీలక అంశాలపై అభిప్రాయాల మార్పిడి

2

## ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలతో విసిగిపోయారుఎన్. రామచందర్‌రావు

- కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చింది
- రెండు ఇంజిన్ల ప్రభుత్వమే అభివృద్ధికి మార్గం
- కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనలతో విసిగిపోయారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోయినా అధికారంలో ఉన్న నాయకులు మాత్రం అభివృద్ధి చెందుతున్నారని ఆరోపించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక కుటుంబం లబ్ధి పొందిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మరో వర్గం ప్రయోజనాలు పొందుతోందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ పదాధికారుల సమావేశంలో మాట్లాడిన ఆయన, తెలంగాణలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో చేరడం లేదని, అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆశించిన స్థాయిలో లేవని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని కోరుకుంటున్నారని తెలిపారు.తెలంగాణను కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయ అవసరాల కోసం వినియోగిస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్ర వనరులను ప్రజల సంక్షేమం కోసం వినియోగించాల్సిన ప్రభుత్వం ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే రాజకీయ ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోందని అన్నారు. కార్యకర్తల కృషితో పార్టీ బలోపేతం అవుతోందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రామచందర్‌రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ పొందుతున్నాయని చెప్పారు. అదే తరహా పాలన తెలంగాణలో కూడా రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే దిశగా పనిచేసే రెండు ఇంజిన్ల ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంత మవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు. పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని ఎన్. రామచందర్‌రావు పిలుపునిచ్చారు



# రామప్ప ఆలయానికి ఎలాంటి ముప్పు లేదు సింగరేణి

మెదటి పేజీ తరువాయి




పేర్కొంది. యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్న రామప్ప ఆలయం తెలంగాణ గర్వకారణమని తెలిపింది. అలాంటి చారిత్రక, సాంస్కృతిక సంపదకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం కలిగించే చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేసింది. వారసత్వ సంపద సంరక్షణకు సంస్థ పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొంది. మైనింగ్ కార్యకలాపాల నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని సింగరేణి యాజమాన్యం వెల్లడించింది. చట్టబద్ధమైన అనుమతులు, పర్యావరణ ప్రమాణాలు, శాస్త్రీయ విధానాలను పాటిస్తూ మాత్రమే ప్రాజెక్టులను అమలు చేస్తామని తెలిపింది. ప్రకృతి, పర్యావరణం, స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. రామప్ప ఆలయానికి ముప్పు ఉందంటూ జరుగుతున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని సింగరేణి అభిప్రాయపడింది. వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా అపోహలు వ్యాప్తి చేయడం సమంజసం కాదని సూచించింది. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద సంరక్షణ మధ్య సమతుల్యత పాటిస్తూ ముందుకు సాగడమే తమ లక్ష్యమని యాజమాన్యం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతమైన విధానాలతో కార్యకలాపాలు కొనసాగిస్తామని వెల్లడించింది.

# సన్నబియ్యం ధరల పెరుగుదలపై... హరీశ్‌రావు ఆందోళన

మెదటి పేజీ తరువాయి




తీసుకురావడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సన్నబియ్యం ధరలు కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 25 శాతం వరకు పెరిగాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడం వెనుక కారణాలు ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు. ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సి ఉండగా పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రైతులకు కనీస మద్దతు ధర కూడా సరిగా అందడం లేదని, మరోవైపు వినియోగదారులు అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రైతు, వినియోగదారుడు ఇద్దరూ నష్టపోతుండగా మధ్యవర్తులు మాత్రం భారీగా లాభపడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బియ్యంతో పాటు ఉల్లి, వెల్లుల్లి, పల్లినూనె, పెసరపప్పు, కందిపప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని హరీశ్‌రావు తెలిపారు. ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాల వంటింటి బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధరల నియంత్రణ బాధ్యత కలిగిన పౌరసరఫరాల శాఖ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. మార్కెట్లలో ధరల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక లాభాల కోసం ధరలను పెంచడం వంటి అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రొద్దుటూరులో ... జల్ జీవన్ మిషన్ ప్రత్యేక పైలాన్ ఆవిష్కరణ

మెదటి పేజీ తరువాయి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధార కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక సమాచార పైలాన్‌ను ప్రొద్దుటూరు పట్టణంలోని అమృత్ నగర్ కూడలిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తాగునీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పైలాన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రూ.30,156 కోట్ల భారీ వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న తాగునీటి ప్రాజెక్టుల సమాచారాన్ని ఈ పైలాన్‌లో పొందుపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు రక్షిత తాగునీరు అందించేందుకు చేపడుతున్న వివిధ పథకాలు, బహుళ గ్రామాల నీటి సరఫరా పథకాలు, తాగునీటి మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన ముఖ్య వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ పైలాన్ ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు.గండికోట జలాశయం ఆధారంగా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో నిర్మిస్తున్న ప్రధాన తాగునీటి ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల వివరాలను కూడా ఇందులో చేర్చారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను శాశ్వతంగా నివారించేందుకు చేపడుతున్న చర్యలు, కొత్త పైపులైన్ల నిర్మాణం, నిల్వ కేంద్రాల ఏర్పాటు, పంపింగ్ వ్యవస్థల అభివృద్ధి వంటి అంశాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా లక్షలాది కుటుంబాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిది వేల గ్రామాల్లో అమలు చేస్తున్న ఏకగ్రామ తాగునీటి పథకాల వివరాలు కూడా పైలాన్‌లో పొందుపరిచారు. ఇరవై ఎనిమిది జిల్లాల పరిధిలో జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్ లక్ష్యాలు, ప్రాజెక్టుల విస్తీర్ణం వంటి అంశాలను ప్రజలకు తెలియజేసేలా రూపొందించారు. గ్రామీణాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో తాగునీటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు రాష్ట్ర అభివృద్ధికి తాగునీటి రంగం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి నాణ్యమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నీటి వనరుల సమర్థ వినియోగం, ఆధునిక మౌలిక వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, స్థానిక శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, మైదుకూరు శాసన సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్య సాధనలో జల్ జీవన్ మిషన్ కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నం కలకలం

మెదటి పేజీ తరువాయి



ఘటన చోటుచేసుకోవడంతో అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది, ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సురేందర్ ఆరోపణల ప్రకారం తన కుటుంబానికి చెందిన భూమి విషయంలో గత రెండు దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. తన సోదరుడు గట్ల రాజు, డ్యాగల కొమురయ్య సంతకాలను ఫోర్జరీ చేసి 2003 సంవత్సరంలో భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై అప్పటి నుంచి రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను పలుమార్లు ఆశ్రయించినప్పటికీ సరైన న్యాయం జరగలేదని వాపోయారు. భూమి తన హక్కు అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్య అలాగే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తన సమస్య పరిష్కారం కోసం అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్లు సురేందర్ తెలిపారు. అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సంవత్సరాల తరబడి గడిచిపోయాయని, అయినప్పటికీ తనకు న్యాయం జరగలేదని వాపోయారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో చివరకు తన నిరసనను తెలియజేయడానికి ఈ చర్యకు దిగినట్లు అక్కడున్న వారికి వివరించినట్లు సమాచారం. కుటుంబ భవిష్యత్తు, భూమిపై హక్కు కోల్పోతున్నామనే బాధతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన చెప్పినట్లు తెలిసింది. ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా తన వద్ద ఉన్న పెట్రోల్‌ను శరీరంపై పోసుకోవడంతో అక్కడున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఆయనను అడ్డుకుని ప్రమాదం జరగకుండా కాపాడారు. పోలీసులు, భద్రతా సిబ్బంది వేగంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం సురేందర్‌ను అదుపులోకి తీసుకుని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించేందుకు వైద్య సిబ్బందిని కూడా అప్రమత్తం చేశారు.ఘటన అనంతరం జిల్లా అధికారులతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది సురేందర్‌తో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఆయన చేసిన ఆరోపణలు, భూ వివాదానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి అవసరమైన విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. సమస్యకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ప్రజావాణి వేదికగా వచ్చిన ప్రతి సమస్యను సీరియస్‌గా తీసుకుంటామని, ఎవరూ ఆవేశపూరిత చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కారం కాకపోతే వారు ఎంతటి ఆవేదనకు గురవుతారో ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని సూచిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించగా, సురేందర్ ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపడమే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చేసే మార్గమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అచ్యుతాపురంలో రూ.77.29 కోట్లతో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ ప్రారంభం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ధరల నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సామాన్య ప్రజలపై పెరుగుతున్న ధరల భారం తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలను అదుపులోకి తీసుకు రావడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సన్నబియ్యం ధరలు కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 25 శాతం వరకు పెరిగాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడం వెనుక కారణాలు ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు. ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సి ఉండగా పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రైతులకు కనీస మద్దతు ధర కూడా సరిగా అందడం లేదని, మరోవైపు వినియోగదారులు అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రైతు, వినియోగదారుడు ఇద్దరూ నష్టపోతుండగా మధ్యవర్తులు మాత్రం భారీగా లాభపడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బియ్యంతో పాటు ఉల్లి, వెల్లుల్లి, పల్లినూనె, పెసరపప్పు, కందిపప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని హరీశ్‌రావు తెలిపారు. ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాల వంటింటి బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధరల నియంత్రణ బాధ్యత కలిగిన పౌరసరఫరాల శాఖ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. మార్కెట్లలో ధరల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక లాభాల కోసం ధరలను పెంచడం వంటి అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి సన్నబియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.

# స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధాని మోదీ భేటీ

మెదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (మనప్రజాప్రతినిధి): భారత పర్యటనకు వచ్చిన స్విట్జర్లాండ్ సమాఖ్య అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశానికి ముందు ఇరు నాయకులు ఆత్మీయంగా పలకరించుకుని పరస్పర అభివాదాలు చేసుకున్నారు. ఈ భేటీ భారత్-స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలకు మరింత బలం చేకూర్చే దిశగా కీలకంగా మారింది.సమావేశంలో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు, ఆర్థిక సహకారం, పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు ఆసక్తి వ్యక్తం చేశాయి. భారత్ మరియు స్విట్జర్లాండ్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహబంధం అనేక రంగాల్లో ఫలప్రదంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో పరస్పర సహకారం మరింత బలోపేతమవుతోంది. తాజా సమావేశం ద్వారా ఈ సంబంధాలు మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు, నూతన సాంకేతికతల వినియోగం వంటి అంశాలపై కూడా ఇరు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ వేదికలపై పరస్పర సహకారాన్ని కొనసాగించడంపై కూడా చర్చించినట్లు సమాచారం.స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ భారత పర్యటనలో భాగంగా పలువురు భారత నాయకులతో సమావేశమవుతున్నారు. ఈ పర్యటన ద్వారా వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడటంతో పాటు ఇరు దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. భారత్-స్విట్జర్లాండ్ సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్లే లక్ష్యంతో జరిగిన ఈ భేటీ ఇరు దేశాల మధ్య విశ్వాసం, సహకారాన్ని మరింత పెంచుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు ఈ సమావేశం కీలక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయపడుతున్నారు.

# బీవీఆర్ఐటీ నర్సాపూర్ లో ఎంటెక్ ఫ్రెషర్స్ కు ఘన స్వాగతం – ఉజ్వల భవిష్యత్తుకు పిలుపు



నర్సాపూర్ మన ప్రజాప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 5:నర్సాపూర్: బీవీఆర్ఐటీ నర్సాపూర్ ప్రాంగణంలో ఎం.టెక్ ప్రథమ సంవత్సరం నూతన విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ శ్రీ కె. విష్ణు రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరిశ్రమలతో అనుసంధానమై నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు, బీవీఆర్ఐటీ పూర్వ విద్యార్థుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బీవీఆర్ఐటీ పలు ప్రముఖ పరిశ్రమలు, ఈవీటీ టెక్నాలజీస్, ఇంజినీరింగ్ డిజైన్ సంస్థలతో అకడమిక్‌ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. ఈ భాగస్వామ్యాల ద్వారా ఎం.టెక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని ప్రముఖ ఐఐటీలతో పరిశోధన, అకడమిక్ సహకారాన్ని అందిస్తున్నామని, క్యాంపస్‌లోని ఆధునిక పరిశోధనా ప్రయోగశాలలు, ఇతర సదుపాయాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.గౌరవ అతిథిగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ఛైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రాధాన్యతను వివరించారు. పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టరల్ పరిశోధనలతో పాటు అకడమియాపరిశ్రమల మధ్య బలమైన సంబంధాలను ఏర్పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, ఇండస్ట్రీ రిలేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డా. వంశీకృష్ణ, అకడమిక్ డీన్ డా. మురళీకృష్ణ, వివిధ విభాగాధిపతులు, డీన్లు, పీజీ కోఆర్డినేటర్లు, ఎం.టెక్ నూతన విద్యార్థులు పాల్గొన్నారు. డీజీఎం శ్రీ కాంతారావు, కళాశాల మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సురేష్ తదితరులు హాజరయ్యారు.

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ పార్టీ నాయకులతో కలిసి శ్రీ మా కామక్య దేవిశక్తి పీఠని దర్శించుకొని వేద పండితుల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు



సదాశివపేటరిపోర్ట్ అక్టోబర్ 05 (మన ప్రజాప్రతినిధి):అస్సాం రాష్ట్రం లో గల అత్యంత శక్తి వంతమైన శ్రీ మా కామక్య దేవిశక్తి పీఠని బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు శివరాజ్ పాటిల్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకొని వేద పండితుల తో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపట్టి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని నియోజక వర్గ ప్రజలకు మంచి వర్షాలు కురిపించి సుసంపన్నులను చేయాలని తనకు భవిషత్ రాజకీయాల్లో మంచి అవకాశాలు కల్పించాలని మా కామాఖ్య దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి మాజీ మునిసిపల్ కౌన్సిలర్స్ విద్యాసాగర్ రెడ్డి,ఇంద్రమోహన్ గౌడ్,మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు కోదూరి అంజయ్య మరియు ప్రేంచంద్ గారు పాల్గొన్నారు

# సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆర్థిక సహాయం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 5 చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం రంగయ్య పల్లె గ్రామంలో నీలం బుచ్చి రామవ్వ మరణించింది. సర్పంచ్ నిర్మల రవీందర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న హరీష్ రావు తక్షణ సహాయం కింద 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు




నేరేడుచర్ల: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ అంకితభావంతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వీరారా) బెట్టగూడెం ఎస్జీటీ ఉపాధ్యాయిని టి. ప్రమీల మరియు జడ్పీహెచ్ఎస్ సోమవారం తెలుగు సహోపాధ్యా యులు ధనావత్ హరీష్ నాయక్ లను పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని భావితరాన్ని తీర్చిదిద్దడంలో,దేశ అభివృద్ధికి అవసరమైన ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, బాలవెంకటేశ్వర్లు, జీఎంటీ కోఆర్డినేటర్ లాయర్ విశ్వనాథం, అడ్వైజరీ కమిటీ చైర్‌పర్సన్ రాచకొండ విజయలక్ష్మి, అరుణకుమారి, డీపీఓ ప్రసన్న కుమారి, అడ్వైజరీ కమిటీ సభ్యులు కొప్పు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు బికోజి టి రామ్మూర్తి శ్రీనివాసరావు సైదమ్మ స్వప్న సంధ్య తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా: చిట్టాపూర్ గ్రామంలోసీజనల్ మార్పుల నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఉప సర్పంచ్ దోర్నాల యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంతూరి బాబు సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశవర్కర్స్ ఆర్ లావణ్య. ఎస్ పుష్ప.సూచిస్తున్నారు

# సిద్దాపూర్ కాలనీవాసులు కలెక్టర్ కు వినతి పత్రం




సదాశివపేటరిపోర్ట్ అక్టోబర్ 05 (మన ప్రజాప్రతినిధి):సోమవారం రోజు సదాశివపేట సిద్ధాపూర్ ఏడవ వార్డులో స్మశాన వాటిక స్థలం గురించి జిల్లా కలెక్టర్ కు మెమోరాండం సమర్పించడం జరిగింది.సదాశివపేటలోని సిద్ధాపూర్ ఏడవ వార్డు గ్రామ ప్రజలకు వార్డులో చనిపోయిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, స్థలం లేకపోవడం వల్ల విధి లేని పరిస్థితుల్లో సొంత పొలాలో, చెండ్లలో అంత్యక్రియలు జరపాలసి వస్తుందని, కావున మాకు సరైన ప్రభుత్వ స్థలాన్ని స్మశాన వాటిక కొరకు కేటాయించగలరని కలెక్టర్ కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి. విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొల్ల కృష్ణయ్య, మంగలి ఆంజనేయులు, అనంతరం గౌడ్ , మున్నూరు శేఖర్, జంబ విశ్వనాథం, జంగం శేఖర్, ఎరుకలి రాజు, ఎండి అయుబ్ పాషా, ఎండి నయుం, ఎండి ఖైరతాలి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేత



మన ప్రజా ప్రతినిధి కొండపాక:మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, గౌడ సంఘాల సమితి రాష్ట్ర కో–కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ ఎంపీడీఓని కలిసి కల్లుగీత కార్మికుల పింఛన్ల దరఖాస్తు గడువు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.అర్హులైన గీత కార్మికులకు ఎలాంటి ఆంక్షలు, ఇబ్బందులు లేకుండా పింఛన్లు మంజూరు చేయాలని, ఒక్క అర్హుడూ పింఛన్‌కు దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజా గౌడ్, కొడకండ్ల కనకరాజు గౌడ్, సాధుపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన అధ్యక్షులుగా రమేష్



మన ప్రజా ప్రతినిధి కొండపాక/ కుకునూరుపల్లి మండల్: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కుకునూరుపల్లి లో నూతన మండల కమిటీ నిర్వహించారు. కార్యక్రమనికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సందిల రమేష్, ఉపాధ్యక్షులుగా రుద్రారం ప్రసాద్, బస్వారాజుల కిషన్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బిక్షపతి, యూత్ మండల అధ్యక్షుడిగా ఎలగారి భూపాల్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ లు మాట్లాడుతూ.. రజకుల ఐక్యతే మన ఎజెండాగా సంక్షేమ పథకాలే లక్ష్యంగా, రజక వృత్తిదారుల పెన్షన్ ల కోసం ముందుకు సాగాలని నవంబర్ లో సిద్దిపేట జిల్లాలో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రాల ద్వారానే దేశ భవిష్యత్తుకు పునాది



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ అధిపతిగా ప్రజా సేవలో 25వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" లో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలను గుర్తించి వారిని సన్మానించే కార్యక్రమాన్ని కొండపాక మండలం మర్పడగ అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇర్రి ఉమారెడ్డి పాల్గొన్నారు.నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి, 2025లో ప్రభుత్వ అధిపతిగా సేవల 25వ సంవత్సరంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు దేశ భవిష్యత్తుకు పునాది వేసే ముఖ్యమైన కేంద్రాలని పేర్కొన్నారు. చిన్నారుల పోషణ, ప్రీ–స్కూల్ విద్య, ఆరోగ్య అవగాహన, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, అవసరమైన వారికి ఆరోగ్య సేవలకు రిఫరల్ వంటి కీలక సేవలు అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా అందుతున్నాయని తెలిపారు. అంగన్‌వాడీ ద్వారా చిన్నారుల పోషణ, బాల్య సంరక్షణ మరియు విద్యకు నరేంద్రమోడీ ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం, చిన్నారులకు మెరుగైన ప్రారంభ విద్యా వాతావరణాన్ని కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉందని పేర్కొన్నారు. "అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలు అభినందనీయం"లిగ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, తల్లులు మరియు కుటుంబాలకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు ఎంతో ముఖ్యమైనవని ఉమారెడ్డి అన్నారు."ఒక చిన్నారి ఆరోగ్యంగా ఎదగడానికి పోషకాహారం ఎంత ముఖ్యమో, సరైన సమయంలో అందే ప్రేమ, సంరక్షణ, అవగాహన కూడా అంతే ముఖ్యమని ఈ సేవలను నిత్యం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల కృషిని సమాజం గుర్తించాలి" అని తెలిపారు.అంగన్‌వాడీ సిబ్బంది కేవలం ఒక కేంద్రాన్ని నిర్వహించడం మాత్రమే కాకుండా, పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం, తల్లులకు పోషణఆరోగ్యంపై అవగాహన కల్పించడం, చిన్నారులకు ప్రాథమిక అభ్యాసానికి సహకరించడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించడం ద్వారా వారి సేవలకు సమాజం తరఫున గౌరవం, కృతజ్ఞతలు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు."ఆరోగ్యకరమైన బాల్యం బలమైన సమాజం అభివృద్ధి చెందిన భారత్" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ సేవలకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్పడగ గ్రామ సర్పంచ్ బాల్ రాజు, బిజెపి జిల్లా కార్యదర్శి జ్యోతి రెడ్డి ,మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి భాషమైన ప్రశాంత్ ,కార్తీక్ అంగన్‌వాడీ టీచర్లు కళ , రాణి, సుల్తానా, దివ్య, పద్మ ఆయాలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి

మంగళవారం 6 అక్టోబర్ 2026

# పల్లె పండగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయ్



మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక న్యూస్ భీమవరం అక్టోబర్ 05భీమవరం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా సోమవారం భీమవరం మండలం దొంగపిండి, కొత్తపూసల మర్రు, గుట్లపాటు, గొల్లవాని తిప్ప, అనాకోడేరు, ఎల్ ఎన్వీ పురం గ్రామంలో పలు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. దొంగపిండి గ్రామంలో జీఎస్ బి రోడ్డుకు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం, కొత్తపూసల మర్రు గ్రామంలో జీఎస్ బి రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 1.0,2.0, నాబార్డ్ లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లు ప్రారంభోత్సవం, గూట్లపాడు గ్రామంలో జీఎస్ బి రోడ్డు, సీసీ రోడ్లు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం, గొల్లవాని తిప్ప గ్రామంలో జీఎస్ బి రోడ్లు, సీసీ రోడ్డు శంకుస్థాపన, అనాకోడేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, ఎల్ ఎన్ వి పురం గ్రామంలో సీసీ రోడ్లు, జీఎస్ బి రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గత రెండేళ్లలో 'పల్లె పండుగ 1.0', 'పల్లె పండుగ 2.0' కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం నియోజక వర్గంలో అన్ని గ్రామాలు పల్లె పండగ తో అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మెదక్ లో సరికొత్త ఫ్యాషన్ హంగామా

# వైభవంగా వైభవం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం



మెదక్ మన ప్రజా ప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 05:మెదక్ టౌన్: మెదక్ జిల్లా కేంద్రంలో వైభవం బట్టల షాపింగ్ మాల్ వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మరియు మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు హాజరై, రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్ ను ఘనంగా ప్రారంభించారు. మెదక్ లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వైభవం షాపింగ్ మాల్ లో సినీనటి ఫరియా అబ్దుల్లా కూడా సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ – మెదక్ జిల్లా కేంద్రం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి షాపింగ్ మాల్స్ రావడం వల్ల జిల్లా ప్రజలకు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల బ్రాండెడ్ దుస్తులు ఇక్కడే అందుబాటులో ఉంటాయని అన్నారు. వైభవం షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ – మెదక్ ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన దుస్తులు అందించాలని, వైభవం షాపింగ్ మాల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వైభవం షాపింగ్ మాల్ ప్రత్యేకతలు:– పురుషులు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన అన్ని రకాల బ్రాండెడ్ వస్త్రాలు ఒకే చోట లభ్యం.– వెడ్డింగ్ కలెక్షన్, పార్టీ వేర్, క్యాజువల్ వేర్, కిడ్స్ వేర్ అన్నీ అందుబాటులో.– అందుబాటు ధరలు, ఆకర్షణీయమైన ఆఫర్లు.– మెదక్ జిల్లా ప్రజలకు ఫ్యాషన్ ప్రపంచాన్ని దగ్గర చేసేలా ఏర్పాటు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైభవం షాపింగ్ మాల్ యాజమాన్యం, స్థానిక నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణంలోని పన్నెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా శనిగారి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా మాచర్ల వెంకటేశం,గుడ్ల చంద్రం,కార్యదర్శులుగా పిట్టల మహేష్,శనిగారి మల్లేశం,సహాయ కార్యదర్శి గా మద్దూరి శ్రీకాంత్,ఎండి. ఇమ్రాన్,లను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా ఎండి ఫయాజ్,బసవరాజు సాయి,పరంకుశం మహేష్,మద్దూరి రేణుక,పిట్టల రజిత,అంబటి మనేమ్మ,నాగిళ్ల జ్యోతి,నాగిళ్ల కనక లక్ష్మి లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమంలో పన్నెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ షరీఫా బేగం కాజా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి,స్పోక్స్ పర్సన్ కాటం సంజీవయ్య,ఏడవ వార్డ్ కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్,నాయకులు పచిమడ్ల వెంకటయ్య,పట్టణ మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తుమ్మలపల్లి సంతోష్,కాటం శీనువాస్,పచ్చిమడ్ల సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్,అంబటి అంజయ్య,పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మలపల్లి రిషిత,తదితరులు పాల్గొన్నారు.

# కాకా చిత్రపటానికి నివాళులర్పించిన....

# సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 5 సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన స్వర్గీయ శ్రీ గడ్డం వెంకటస్వామి (కాకా) గారి 97వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి (కాకా) గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన ప్రజా సేవలను, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకా గారి కుమారులు రాష్ట్ర మంత్రి గౌరవ శ్రీ వివేక్ వెంకటస్వామి. మాజీ మంత్రి శ్రీ గడ్డం వినోద్. ,ఎంపీ గడ్డం వంశీ, మాజీ గవర్నర్ గౌరవ శ్రీ బండారు దత్తాత్రేయ , మంత్రి గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ , గౌరవ శ్రీ అజరుద్దీన్ , ప్రభుత్వ సలహాదారు గౌరవ శ్రీ కేశవరావు తదితరులు పాల్గొన్నారు. కాకా జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమము లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట టౌన్ ప్రెసిడెంట్ అత్తు ఇమామ్,గంప మహేందర్ రావు,బొమ్మల యాదగిరి,కాలీముద్దీన్ అహ్మద్,మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,మైనారటీ జిల్లా చైర్మన్ రషద్,వాహబ్,టెంపుల్ చైర్మన్ కరుణాకర్ భాగన్న,గాయశుద్దీన్,అతిఫ్,సురేందర్ రెడ్డి,చిరంజీవి,తదితరులు పాల్గొన్నరు

# గురుకులంలోబతుకమ్మ సంబరాలు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా,చేర్యాల పట్టణంలోని పీ.ఎం.శ్రీ. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారము అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. తీరొక్కా రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే ఆటపాటలతో,నృత్యాలతో, కోలాటాలతో,ఆటలాడుతూ,పాటలు పాడుతూ,అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి,మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ నాగేశ్వర్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణ కేంద్రంలో పులిగిల్ల డాక్టర్ నాగేశ్వర్‌రావు తల్లి పులిగిల్ల రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,వారి నివాసానికి చేరుకుని రాములమ్మ,చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు

## అఖిలభారత యాదవ మహాసభ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 05 అక్టోబర్ :అఖిల భారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఏటి యాదవ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నక్క ఎల్లయ్య యాదవ్ ,గౌరవ అధ్యక్షులుగా మ్యాకల శ్రీనివాస్ యాదవ్ ,అమ్ముల అశోక్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి గురించి ఎల్లవేళలా కృషి చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నాను. నన్ను ఎన్నుకున్నందుకు జిల్లా యాదవ సంఘం సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# మినీ ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దూల్మిట్ట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం. దూల్మిట్ట మండలం,బైరానపల్లి గ్రామం లోని ఒకటవ వార్డ్ ఎస్సీ కాలనీ లోనీ మీని వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ చేసినట్లు సర్పంచ్ బర్మా రాజ మల్లయ్య,తెలిపారు. క్రీ,శే అలగోని లింగయ్య,జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు అలగోని రాములు,గ్రామ ప్రజల దాహం తీర్చడానికి తండ్రి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో ఎస్సీ కాలనీలోని మినీ ట్యాంక్ నిర్మాణం కోసం దాతగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. బైరాన్ పల్లి గ్రామ ప్రజల దాహం తీర్చడానికి అభివృద్ధిలో భాగస్వామిగా ముందుకు వచ్చినందుకు రాములు కు సర్పంచ్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం ఎన్నారై లు,విశ్రాంతి ఉద్యోగులు,ప్రభుత్వ ఉద్యోగులు,ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెలిజూరి సిద్దులు,పంచాయితీ కార్యదర్శి కట్కూరి రాజు,పెర్కా రమేష్,పెర్కా భూమయ్య,కనక స్వామి,ఉపేందర్,రాజ నరేందర్,కనకయ్య, రాజు,దుర్గయ్య,ప్రశాంత్, గ్రామస్తులు పెద్దలు,పాల్గొన్నారు.

## పిట్టలగూడెం గ్రామ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 05 గుర్రంపోడు:గుర్రంపోడ్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టలగూడెం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మారెడ్డి యాదగిరి రెడ్డి, పిట్టలగూడెం గ్రామ ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్ట నరసింహ, నాయకులు పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పేదలకు కొండంత అండ ప్రభుత్వ సంక్షేమ పథకాలు... ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక: అక్టోబర్ 5, గుర్రంపోడు:నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందించి ఆదుకుంటోందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఒక సంజీవనిలా పని చేస్తుందని పేర్కొన్నారు. దళారీల ప్రమేయం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చెక్కులు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారుఈ పంపిణీ కార్యక్రమంలో తాహసిల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో మహేష్, ఎస్సై వెంకన్నలు పాల్గొని అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్ము శ్రీను వాస్, జిల్లా కార్యదర్శి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవికుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, చనమల జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, కుప్ప రాములు గౌడ్, జాల చిన్నసత్తయ్య, నాగార్జునసాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కమతం జగదీశ్వర్ రెడ్డిఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేడి వెంకన్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం మండలంలోని ఎండిపోయిన చెరువులను నీటితో నింపాలని కోరుతూ స్థానిక నాయకులు, రైతులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. అధికారులతో మాట్లాడి వారంలోగా మండలంలోని చెరువులన్నింటినీ నీటితో నింపుతామని, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి ప్రతి జర్నలిస్టుకూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి




మనప్రజాప్రతినిధి//నిర్మల్ జిల్లా:నిర్మల్, అక్టోబరు 5: తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జనరల్ సెక్రటరీ బత్తుల గణేష్, రాష్ట్ర నిర్వాహకురాలు బుంగ చాందిని ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు నూతన కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షుడిగా జి. చింతపండు నరసయ్య, ఉపాధ్యక్షులుగా కే. నరసయ్య, గిరి ప్రసాద్, కోశాధికారిగా అంకం శ్రీనివాస్, సంయుక్త కోశాధికారిగా ఏ. రామచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏ. సతీష్, సంయుక్త కార్యదర్శిగా వి. గిరిప్రసాద్ ఎన్నికయ్యారు. సంయుక్త ప్రచార కార్యదర్శులుగా ఎం.డి. రిజ్వాన్, బర్కుంట మహేందర్, సలహాదారులుగా ఎం. ప్రవీణ్, పి. దినేష్, కే. మహేష్ ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. సమస్యలను పరిష్కరించాలి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని, ప్రతి జర్నలిస్టుకూ ఆరోగ్య (హెల్త్) కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న అంశాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట అక్టోబర్ 05:హైదరాబాద్ లోని కొంపల్లిలో మెదక్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రవీణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బక్కనగారి సంపత్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్ర రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి పద్మారెడ్డి, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్జీపురం కి సబ్ స్టేషన్ మంజూరు - సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 05 అక్టోబర్ :ఇల్లంతకుంట మండలంలోని వెల్జీపురం గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ "మా గ్రామ రైతులు గత 10 ఏళ్లుగా లో వోల్టేజ్ సమస్యతో పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగానే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. రైతుల కష్టాలు తీర్చిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి వెల్జీపురం గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ గుండ వెంకటేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లకొమటి శంకర్ యాదవ్, వార్డ్ మెంబర్ బోజ్జ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# చేగుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా మంచికట్ల వంశీ గుప్తా



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, అక్టోబర్ 05:చేగుంట మండలం, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ (డిస్ట్రిక్ట్ వి 105ఏ , రీజియన్ 9, జోన్ 1) ఆధ్వర్యంలోని చేగుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా మంచికట్ల వంశీ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా కాసం చంద్రకాంత్ గుప్తా, కోశాధికారిగా బచ్చు సాయిదీప్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, వాసవి క్లబ్ ద్వారా విద్యా, సామాజిక సేవ, యువజన వికాస కార్యక్రమాలను విస్తృతం చేస్తూ సమాజ హితానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ తేదీని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, వైస్ గవర్నర్ మహంకాళి నవీన్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, చందా శ్రీధర్, శీర్ణ శారద తదితరులు పాల్గొన్నారు.

# కముజువారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా మాస ఉత్సవం



మనప్రజాప్రతినిధి//కొత్తపేట మండలం:గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషణపై అవగాహనకొత్తపేట, మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక, అక్టోబర్ 5: చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు గర్భిణులు, బాలింతల సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కొత్తపేట మండలం ఐసీడీఎస్ పరిధిలోని వానపల్లి సెక్టార్ బిళ్లకుర్రు కముజువారిపాలెం 123వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మాస ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సీడీపీఓ గజలక్ష్మి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు కముజు గంగాధర్‌రావు, చిట్టూరి వెంకటరెడ్డి, దంగేటి బాలరాజు, పాటి ఈశ్వరరావు, కముజు శ్రీనివాసరావు, చిట్టూరి నాగేశ్వరరావు,కొవ్వూరి శ్రీనివాసరావు, గంజా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారులకు వయసుకు తగిన పోషకాహారం అందించడం ద్వారా పోషకాహార లోపాలను నివారించవచ్చని తెలిపారు.చిన్నారులకు అన్నప్రాసనమాస ఉత్సవంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అన్నప్రాసన చేయించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని వయసుకు అనుగుణంగా అందించాలని అవగాహన కల్పించారు.గర్భిణులకు సీమంతం.. తల్లులకు సన్మానంమహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గర్భిణులకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం, వైద్య పరీక్షలు, విశ్రాంతి అవసరమని, ప్రసవానికి ముందుతర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అలాగే చిన్నారుల సంరక్షణలో తల్లుల పాత్రను గుర్తిస్తూ గ్రామ పెద్దలు తల్లులను సన్మానించి గౌరవించారు. తల్లులు పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, టీకాలు, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పౌష్టికాహారం అందించే కేంద్రాలే కాకుండా శిశు సంరక్షణ, ప్రాథమిక విద్య, తల్లిశిశు ఆరోగ్యం, పోషణ, మహిళా సంక్షేమానికి వారధిగా పనిచేస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్త కాకర నిర్మలకుమారి,ఆయా డి. దుర్గాలక్ష్మి ఆధ్వర్యం వహించారు. గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# రైతు అంతక్రియలో పాల్గొన్న చేగుంట ఉప సర్పంచ్ రఫీ



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, అక్టోబర్ 5:చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో కరెంటు షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని చేగుంట గ్రామ ఉప సర్పంచ్ రఫీ పరామర్శించారు. సోమవారం రైతు అంత్యక్రియలకు హాజరైన ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.10,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు మృతి బాధాకరమని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

# సూర్యాపేట జిల్లాలో మంత్రుల పర్యటన.. పులిచింతలలో ఏర్పాట్ల పరిశీలన

## హెలిప్యాడ్, జల విద్యుత్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



సూర్యాపేట: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ): సూర్యాపేట జిల్లాలో బుధవారం మంత్రుల పర్యటన నేపథ్యంలో పులిచింతలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంతంతో పాటు పులిచింతల జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ సమాచారం మేరకు.. పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మంత్రుల పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, అక్టోబర్ 5:చేగుంటలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేగుంట గ్రామ ఉప సర్పంచ్ మహ్మద్ రఫీ హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో గురువులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని, సమాజంలో గురువుకు ఉన్న గౌరవం ఎప్పటికీ చెరగనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటమే మార్గం



సూర్యాపేట, ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలానికి చెందిన మన ప్రజాప్రతినిధి దినపత్రిక రిపోర్టర్ చిలక రాజు శ్రీనుతో పాటు పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు యూనియన్ సభ్యత్వ రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా పాల్వాయి జానయ్య మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటికి శాశ్వత పరిష్కారం లభించడం లేదన్నారు. కనీస వేతనాలు లేక అరకొర జీతాలతో అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు కంటితుడుపు చర్యలకు పరిమితం కాకుండా వారి జీవన భద్రతకు, కుటుంబ సంక్షేమానికి స్పష్టమైన భరోసా కల్పించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించడంతో పాటు వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పర్వతం నాగేశ్వరరావు, కడమంచి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి








మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి లో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై బాలకృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోల సత్యనారాయణ, సత్తయ్య ూ/0 పెద్ద కొండయ్య (61) తిమ్మారెడ్డిపల్లి హోటల్ నుంచి స్కూటీ పైన గ్రామంలోకి వెళ్తున్నాడు. ఈ క్రమంలో సిద్దిపేట నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఒక కూతురు ఉన్నది. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా



మనప్రజాప్రతినిధి //నరసాపురం అక్టోబరు05:'ఇంటింటికీ మీ నాయకర్' కార్యక్రమంలో భాగంగా.. ఈరోజు నరసాపురం పట్టణం 19వ వార్డులోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో జనసేన నాయకులు బెలంకొండ ఎర్రియ్య నాయుడు ఆధ్వర్యంలో సమకూర్చిన స్మార్ట్ ఆండ్రాయిడ్ టీవీ మరియు 3 సీలింగ్ ఫ్యాన్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే గారు, వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. చదువుల విషయంలో ఎలాంటి ఆటంకం వచ్చినా, మరే ఇతర సమస్య ఎదురైనా తాను వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపారు

## ప్రజావాణి లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిఅధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9.60 కోట్ల మెగా కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్




మునగాల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )మునగాల మండలంలో అక్టోబర్ 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఈ మెగా కమ్యూనిటీ కిచెన్‌కు శంకుస్థాపన చేయనున్నారు.2027 మార్చి నాటికి నిర్మాణం పూర్తయిన తర్వాత, సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 60,000 మంది విద్యార్థులకు ఇక్కడే అల్పాహారం, భోజనం తయారుచేసి పంపిణీ చేస్తారు.సింగరేణి కాలరీస్ కంపెనీ సమకూర్చిన రూ.9.60 కోట్ల జూ= నిధులతో నిర్మితమవుతున్న ఈ వంటశాల, బహుశా భారతదేశంలోనే అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్‌గా నిలవనుంది.

# కుక్కలను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

## అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రమాదం.. ఆస్పత్రికి తరలించేలోపే మృతి



సిద్దిపేటరూరల్,అక్టోబర్5(మనప్రజాప్రతినిధి): కుక్కలను తప్పించబోయి అదుపుతప్పిన ద్విచక్రవాహనం డివైడర్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ ఎక్స్‌రోడ్ అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ఇరుకోడ్ గ్రామానికి చెందిన కత్తి శ్రీనివాస్ గౌడ్ (40) ప్రస్తుతం సిద్దిపేటలోని మోహిణిపురంలో నివాసం ఉంటున్నారు. పని నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు తన కిరాయి ఇంటి నుంచి హంటర్350 ద్విచక్రవాహనంపై (టీఎస్ 24 ఎంటీఆర్ 8057) ఇరుకోడ్ కు బయలుదేరారు. పనులు ముగించుకుని రాత్రి సుమారు 9.30 గంటలకు సిద్దిపేటకు తిరిగి వస్తుండగా రూరల్ పోలీస్‌స్టేషన్ ఎక్స్‌రోడ్ అంబేద్కర్ సర్కిల్ సమీపంలోకి రాగానే అకస్మాత్తుగా రోడ్డుపైకి కుక్కలు వచ్చాయి.వాటిని తప్పించబోయిన శ్రీనివాస్ గౌడ్ ద్విచక్రవాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు మధ్యలోని డివైడర్‌ను బలంగా ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడిన ఆయన రోడ్డుపై పడిపోయారు.భర్త ఇంటికి తిరిగి రాకపోవడంతో కుమారుడు కత్తి అన్షిక్, అతని స్నేహితుడు భరత్ కలిసి ఇరుకోడే వైపు వెతుక్కుంటూ వెళ్లారు. రూరల్ పోలీస్‌స్టేషన్ ఎక్స్‌రోడ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద జనం గుమిగూడి ఉండటాన్ని గమనించి అక్కడికి వెళ్లగా, శ్రీనివాస్ గౌడ్ రోడ్డుపై పడి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే ఆయనను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుని భార్య కత్తి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎవరిపైనా అనుమానం లేదని, ఇతరుల ప్రమేయం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

